

ఉపాధి పనుల్లో అపశ్రుతి

ఉపాధి పనుల్లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన తొగుట మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లిలో గురువారం జరిగింది. 8లో

రెన్యూవల్ చేసుకోవాలి

సంగారెడ్డి టౌన్: ఎంప్లాయిమెంట్ కార్డు రెన్యూవల్ చేసుకునేందుకు కౌంటర్ ఏర్పాటు చేశామని జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, పాస్ ఫొటో, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సంగారెడ్డిలోని బైపాస్ వద్దగల ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించలని సూచించారు.



న్యూస్‌రీల్

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కొండాపూర్(సంగారెడ్డి): ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా గురువారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులకు మ్యాథ్స్ – 1బీ, బైపీసీ విద్యార్థులకు జువాలజీ, సీఈసీ విద్యార్థులకు హిస్టరీ పరీక్షలు జరిగాయి. గురువారం జరిగిన ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 96.69 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్‌రాం తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 16,481 మంది విద్యార్థులకుగాను 15,935 మంది హాజరు కాగా 546 మంది గైర్హాజరయ్యారు. డీఈసీ సభ్యులు ఐదు పరీక్షా కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు ఐదు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఆరు, సిట్టింగ్ స్క్వాడ్స్ నాలుగు కేంద్రాలను, డీఐఈఓ మూడు కేంద్రాలను తనిఖీ చేశారు.

ఏప్రిల్ 25 నుంచి 'ఓపెన్' పరీక్షలు



కొండాపూర్(సంగారెడ్డి): ఓపెన్ స్కూల్ విధానంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ 25వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 4 వరకు థియరీ పరీక్షలు జరగనుండగా, మే 12వ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లించిన వారు మాత్రమే రాసేందుకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి (80084 03635)ని సంప్రదించాలని కోరారు.


భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



నివాళి అర్పిస్తున్న కార్మికులు

పటాన్‌చెరు టౌన్: భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు అన్నారు. గురువారం పటాన్‌చెరులోని శాండ్విక్ పరిశ్రమ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాములు భగత్‌సింగ్ త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగా రెడ్డి, మనోహర్, వెంకటరావు, వీరారావు, త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

'దోషులను కఠినంగా శిక్షించాలి'



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా రద్దు అయిన పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నిరుద్యోగులకు నష్టం కలగకుండా ప్రభుత్వమే ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన మెటీరియల్‌ను అందించాలన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీలో సూత్రదారులు, పాత్రదారులుగా ఉన్న వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, యాదగిరి, అశోక్, ప్రవీణ్, దత్తు, దాసు తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సాక్షి

సాక్షి CELEBRATING 15 YEARS

ప్రజా సమస్యలు వెలుగులోకి.. పరిష్కారానికి వారధి

సాక్షి దినపత్రిక జనం గొంతుకైంది. ప్రజాసమస్యలను వెలుగులోకి తెస్తూ వారధిగా నిలిచింది. అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఎందరి వెతలకో అక్షర రూపం ఇచ్చి ఆపన్నహస్తం అందించేలా చూసింది. 'సత్యమేవ జయతే' అంటూ ప్రజాపక్షమైంది. గుడ్ మార్నింగ్... ఇదొక అందమైన మార్నింగ్ అంటూ పదిహేనేళ్లుగా పలకరిస్తూనే ఉంది.





అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజా సమస్యలపై నిత్యం కథనాలు రాస్తూ సమస్యల పరిష్కారానికి 'సాక్షి' దినపత్రిక ఎంతో కృషి చేస్తోంది. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ రాసిన కథనాలు అధికారులు, ప్రజాప్రతినిధుల్లో కదలికను తీసుకువచ్చింది. మున్సిపల్ చైర్మన్ లలిత రాజీనామా తర్వాత వరుస కథనాలు రావడంతో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఫలితంగా తెల్లాపూర్ వనం చెరువులోకి శేరిలింగంపల్లి నల్లగండ్ల నుంచి మురుగునీరు రాకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే మున్సిపల్ ప్రజల అవసరాలకు రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపల్ కార్యాలయం, ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులకు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తెల్లాపూర్‌లో రెడియల్ రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలపై వచ్చిన కథనంతో అధికారులు, తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ముందుకు వచ్చి దాతల సహకారంతో సుమారు 30 బారికేడ్లను రోడ్లపై ఏర్పాటు చేశారు. ఆలియాన్స్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.





ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన బారీ కేడ్లు, హైమాస్ట్ లైట్లు



రక్షగా 'సాక్షి'

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 81లో సుమారు ఐదెకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించారు. ఈ పార్క్ స్థలాన్ని కొంత మంది అక్రమార్కులు ఆక్రమించేందుకు యత్నించారు. ఈ విషయాన్ని గుర్తించి 'సాక్షి' 2022 అక్టోబర్ 4న 'పార్కు స్థలానికి ఎసరు' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన కలెక్టర్, మున్సిపల్, పరిశ్రమల శాఖ అధికారులు స్పందించారు. పార్క్ స్థలం చుట్టూ కంచె వేసి మొక్కలు నాటారు. రూ.40 కోట్ల విలువ చేసే స్థలాన్ని రక్షించారు.



రక్షించిన స్థలం ఇదే..

◆ రోడ్డు ఏర్పాటుతో తీరిన సమస్య

ఝరాసంగం (జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పానగర్ శివారు నుంచి బర్దిపూర్ గ్రామ శివారు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాసిన కథనానికి అధికారులు కదిలివచ్చారు. రోడ్డుపై అడుగడుగుకో గుంత పడిన దృశ్యాన్ని పరిశీలించారు. ఇదే రోడ్డు నుంచి కేతకి సంగమేశ్వర ఆలయంతో పాటు బంతిపూలు దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి భక్తులు రాకపోకలు సాగించేవారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండటం.. వాహనదారుల ఇబ్బందులను ప్రస్తావిస్తూ గతేడాది సెప్టెంబర్‌లో సాక్షిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గత ఫిబ్రవరిలో తారు రోడ్డును నిర్మించారు. దీంతో వాహనదారుల ఇబ్బందులు తొలిగాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.



వర్షానికి అధ్వానంగా మారిన రహదారి(ఫైల్)



ప్రస్తుతం ఇలా..

ఓపెన్ ప్లాట్లకు పొజిషన్

ముంపు గ్రామాలైన ఏటిగడ్డకిష్టాపూర్, లక్ష్మాపూర్, వేములగాట్, పల్లెపహాడ్, రాంపూర్, బ్రాహ్మణబంజేరుపల్లి, ఎర్రవల్లి, సింగారం గ్రామాలకు చెందిన 5300పైగా కుటుంబాలు గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోకి 2021 మార్చి నెలలో వచ్చారు. పరిహారం, ప్యాకెజీలు, ఇళ్లు, ఓపెన్‌ప్లాట్లు, పాఠశాలల సమస్యలతో ఉక్కిబిక్కిరవుతున్నారు. వీరి సమస్యల పరిష్కారానికి అధికారులు పకడ్బందీ కార్యాచరణ అమలు చేయలేదు. ఈ క్రమంలోనే 'సాక్షి' దినపత్రికలో గతేడాది మే 19 నుంచి 21వరకు అంశాల వారీగా కథనాలు ప్రచురించింది. మంత్రి హరీశ్‌రావు స్పందించి పట్టాలిచ్చి పొజిషన్ ఇవ్వకుండా ఉన్న ఓపెన్ ప్లాట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశాంచారు. 2022 మే 20న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు కాలనీని సందర్శించి, కొద్ది రోజుల్లోనే 2800కుపైగా ఓపెన్‌ప్లాట్లకు పొజిషన్ ఇప్పించారు.





ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఓపెన్ ప్లాట్ల కేటాయింపు తర్వాత కొనసాగుతున్న నిర్మాణాలు

గవర్నర్‌తో సెల్ఫీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు గురువారం సందర్శించారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసైతో విద్యార్థులు ఒక సెల్ఫీ దిగి సంబరపడ్డారు.



గవర్నర్‌తో విద్యార్థులు

ఆలయాల అభివృద్ధికి కృషి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర(సంగారెడ్డి): పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం హత్నూర మండలం సికింద్లాపూర్ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని రెండు రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ పండగలను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సునీతారెడ్డి, మదన్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, ఎంపీటీసీలు వెంకటయ్య, విఠల్ రెడ్డి, సర్పంచ్‌లు మాణిక్య రెడ్డి, వీరస్వామి గౌడ్, నాయకులు శ్రీకాంత్, యాదగిరి, వీరేందర్, రవి పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేకపోతె మాధవి రమేశ్ నాయక్, తదితరులు ఉన్నారు.



జాతర ఉత్సవాల్లో సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి

ప్రతిపక్షాలకు ఓటు అడిగే అర్హత లేదు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతిపక్ష పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని, వారు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఆత్మీయ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ మూడోసారి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలు పునాదిలాంటి వారని, వారికి అండగా ఉంటామన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఏప్రిల్ 9వ తేదీన ఉదయం 10గంటలకు తెల్లాపూర్ మున్సిపల్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, నాగరాజు, రవీందర్ రెడ్డి, శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాల్లారెడ్డి, మల్లేపల్లి సోమిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలు

సంగారెడ్డి టౌన్: టీఎస్ ఆర్టీసీ ద్వారా బుక్ చేసుకుంటే ఇంటి వద్దనే భద్రాచలం సీతారాముల ముత్యాల తలంబ్రాలను అందిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. గురువారం కలెక్టర్ సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం బుక్ చేసుకున్నారు. తలంబ్రాల కోసం రూ.116తో బుక్ చేసుకుంటే టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ వారు ఇంటి వద్దకే వచ్చి తలంబ్రాలు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బసవరాజ్ పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ పల్లెలు

వట్‌పల్లి(అందోల్): బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచాయని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండల కేంద్రమైన వట్‌పల్లి రైతువేదిక భవనంలో గురువారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సత్ వికాస్ పురస్కారాలను సర్పంచ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పల్లెలు అభివృద్ధి చెందాయని, దీనికి ఈ పురస్కారాలే నిదర్శనమన్నారు. మనం కాదు మాట్లాడాల్సింది.. మనం చేసే పని మాట్లాడాలి అంటూ ఈ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఎంపీపీ పత్రి కృష్ణవేణి, జెడ్పీటీసీ అపర్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పి.సురేఖ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింలు, వరము చైర్మన్ వీరారెడ్డి తదితరులున్నారు.



సర్పంచ్‌లతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

31లోగా రుణ లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ డాక్టర్ శరత్



సమావేశంలో కలెక్టర్, ఆయా శాఖల అధికారులు

సంగారెడ్డి టౌన్: బ్యాంకర్లు ఈనెల 31లోగా రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, వివిధ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దని కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ కమిటీ(స్పెషల్ డీసీసీ) సమావేశం జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల్లో శాఖల వారీగా లక్ష్యాల పురోగతి, పెండింగ్, యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలో వివిధ పథకాల కింద అందిస్తున్న యూనిట్లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా వేగవంతంగా గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణాల లక్ష్యం రూ.2,450 కోట్లు కాగా మార్చి 20 నాటికి రూ.2,482.75 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. వానాకాలం లక్ష్యం రూ.1,473 కోట్లు కాగా రూ.1,392.76కోట్లు రుణాలు ఇచ్చామని, యాసంగి రుణ లక్ష్యం రూ.976.99 కోట్లు కాగా రూ.1,089.99 కోట్ల రుణాలు అందించినట్లు బ్యాంకర్లు కలెక్టర్‌కు వివరించారు. డీఆర్డీఏ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రూ.840 కోట్ల రుణ లక్ష్యం ఉండగా ఇప్పటివరకు రూ.857 కోట్లను అందించినట్లు తెలిపారు. లక్ష్యాన్ని మించి పంట రుణాలు, స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రుణాలు అందించినందుకు బ్యాంకర్లను, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ గోపాల్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య కేంద్రాలు

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిందని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కంటి వెలుగు శిబిరాలు, ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా ఎనిమిది విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారన్నారు. బిలాల్‌పూర్, ఝరాసంగం, జిన్నారం, ఆర్‌సీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా ఆరోగ్య కేంద్రం సేవలపై ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు విస్తృత ప్రచారం నిర్వహించి మహిళలందరికీ వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు వంటి సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఆరోగ్య కేంద్రాలను వినియోగించుకునేలా చూడాలన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాలకు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 55,466 రీడింగ్ గ్లాసులు, 24 వేల ప్రిస్క్రిప్షన్ గ్లాసులను అందించినట్లు తెలిపారు. 284 పంచాయతీలు, 102 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు పూర్తయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, డాక్టర్ శశాంక్, డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలి

అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, విద్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం, మండలాల వారీగా టీంలను ఏర్పాటు చేసి పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారి రాజేశ్‌కు సూచించారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్ 50 శాతం దాటాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

సాక్షి
సంగారెడ్డి
శుక్రవారం । 24 । మార్చి । 2023



ఉపాధి పనుల్లో అపశ్రుతి

ఉపాధి పనుల్లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన తొగుట మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లిలో గురువారం జరిగింది. 8లో

రెన్యూవల్ చేసుకోవాలి

సంగారెడ్డి టౌన్: ఎంప్లాయిమెంట్ కార్డు రెన్యూవల్ చేసుకునేందుకు కౌంటర్ ఏర్పాటు చేశామని జిల్లా ఉపాధి కల్పన అధికారి వందన తెలిపారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ, పాస్ ఫొటో, సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సంగారెడ్డిలోని బైపాస్ వద్దగల ఉపాధి కల్పన కార్యాలయంలో సంప్రదించలని సూచించారు.



న్యూస్‌రీల్

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

కొండాపూర్(సంగారెడ్డి): ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా గురువారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థులకు మ్యాథ్స్ – 1బీ, బైపీసీ విద్యార్థులకు జువాలజీ, సీఈసీ విద్యార్థులకు హిస్టరీ పరీక్షలు జరిగాయి. గురువారం జరిగిన ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 96.69 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్‌రాం తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 16,481 మంది విద్యార్థులకు గాను 15,935 మంది హాజరు కాగా 546 మంది గైర్హాజరయ్యారు. డీఈసీ సభ్యులు ఐదు పరీక్షా కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు ఐదు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఆరు, సిట్టింగ్ స్క్వాడ్స్ నాలుగు కేంద్రాలను, డీఐఈఓ మూడు కేంద్రాలను తనిఖీ చేశారు.

ఏప్రిల్ 25 నుంచి 'ఓపెన్' పరీక్షలు



కొండాపూర్(సంగారెడ్డి): ఓపెన్ స్కూల్ విధానంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఏప్రిల్ 25వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 4 వరకు థియరీ పరీక్షలు జరగనుండగా, మే 12వ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కాగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లించిన వారు మాత్రమే రాసేందుకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాలకు ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి (80084 03635)ని సంప్రదించాలని కోరారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి


నివాళి అర్పిస్తున్న కార్మికులు

పటాన్‌చెరు టౌన్: భగత్‌సింగ్ స్ఫూర్తితో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు అన్నారు. గురువారం పటాన్‌చెరులోని శాండ్విక్ పరిశ్రమ వద్ద ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాములు భగత్‌సింగ్ త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగా రెడ్డి, మనోహర్, వెంకటరావు, వీరారావు, త్రిలోచన్ కుమార్, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

'దోషులను కఠినంగా శిక్షించాలి'


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీలపై సమగ్ర విచారణ జరపడంతో పాటు దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం జరిగేలా రద్దు అయిన పోటీ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నిరుద్యోగులకు నష్టం కలగకుండా ప్రభుత్వమే ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి అవసరమైన మెటీరియల్‌ను అందించాలన్నారు. ప్రశ్నాపత్రం లీకేజీలో సూత్రదారులు, పాత్రదారులుగా ఉన్న వారందరినీ చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, యాదగిరి, అశోక్, ప్రవీణ్, దత్తు, దాసు తదితరులు పాల్గొన్నారు.

సదా మీ సాక్షి



ప్రజా సమస్యలు వెలుగులోకి.. | పరిష్కారానికి వారధి

సాక్షి దినపత్రిక జనం గొంతుకైంది. ప్రజాసమస్యలను వెలుగులోకి తెస్తూ వారధిగా నిలిచింది. అవినీతి, అక్రమాలను వెలికితీస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. ఎందరి వెతలకో అక్షర రూపం ఇచ్చి ఆపన్నహస్తం అందించేలా చూసింది. 'సత్యమేవ జయతే' అంటూ ప్రజాపక్షమైంది. గుడ్ మార్నింగ్... ఇదొక అందమైన మార్నింగ్ అంటూ పదిహేనేళ్లుగా పలకరిస్తూనే ఉంది.


రాజకీయం.. జీనామా


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వరుస కథనాలతో కదిలిన యంత్రాంగం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజా సమస్యలపై నిత్యం కథనాలు రాస్తూ సమస్యల పరిష్కారానికి 'సాక్షి' దినపత్రిక ఎంతో కృషి చేస్తోంది. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన సమస్యలను ప్రస్తావిస్తూ రాసిన కథనాలు అధికారులు, ప్రజాప్రతినిధుల్లో కదలికను తీసుకువచ్చింది. మున్సిపల్ చైర్మన్ లలిత రాజీనామా తర్వాత వరుస కథనాలు రావడంతో ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఫలితంగా తెల్లాపూర్ వనం చెరువులోకి శేరిలింగంపల్లి నల్లగండ్ల నుంచి మురుగునీరు రాకుండా మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే మున్సిపల్ ప్రజల అవసరాలకు రెండు ఎకరాలు ప్రభుత్వ భూమిని కేటాయించారు. ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, మున్సిపల్ కార్యాలయం, ఫంక్షన్‌హాల్ నిర్మాణ పనులకు ఇటీవల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా తెల్లాపూర్‌లో రెడియల్ రోడ్లపై జరుగుతున్న ప్రమాదాలపై వచ్చిన కథనంతో అధికారులు, తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ముందుకు వచ్చి దాతల సహకారంతో సుమారు 30 బారీకేడ్లను రోడ్లపై ఏర్పాటు చేశారు. అలియాన్స్ చౌరస్తాలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు.


సాక్షి
అమ్మో.. ఆ రోడ్లు



ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేసిన బారీకేడ్లు, హైమాస్ట్ లైట్లు


పార్కు స్థలానికి ఎసరు!

రక్షగా 'సాక్షి'

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 81లో సుమారు ఐదెకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్క్ కోసం కేటాయించారు. ఈ పార్క్ స్థలాన్ని కొంత మంది అక్రమార్కులు ఆక్రమించేందుకు యత్నించారు. ఈ విషయాన్ని గుర్తించి 'సాక్షి' 2022 అక్టోబర్ 4న 'పార్కు స్థలానికి ఎసరు' అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన కలెక్టర్, మున్సిపల్, పరిశ్రమల శాఖ అధికారులు స్పందించారు. పార్క్ స్థలం చుట్టూ కంచె వేసి మొక్కలు నాటారు. రూ.40 కోట్ల విలువ చేసే స్థలాన్ని రక్షించారు.


రక్షించిన స్థలం ఇదే..

రోడ్డు ఏర్పాటుతో తీరిన సమస్య


వర్షానికి అధ్వానంగా మారిన రహదారి(ఫైల్)


ప్రస్తుతం ఇలా..

ఝరాసంగం (జహీరాబాద్): మండల పరిధిలోని కుప్పనగర్ శివారు నుంచి బర్దిపూర్ గ్రామ శివారు వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆగిపోవడంతో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాసిన కథకానికి అధికారులు కదిలివచ్చారు. రోడ్డుపై అడుగడుగుకో గుంత పడిన దృశ్యాన్ని పరిశీలించారు. ఇదే రోడ్డు నుంచి కేతకి సంగమేశ్వర ఆలయంతో పాటు బంతిపూలు దత్తగిరి మహారాజ్ ఆశ్రమానికి భక్తులు రాకపోకలు సాగించేవారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండటం.. వాహనదారుల ఇబ్బందులను ప్రస్తావిస్తూ గతేడాది సెప్టెంబర్‌లో సాక్షిలో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గత ఫిబ్రవరిలో తారు రోడ్డును నిర్మించారు. దీంతో వాహనదారుల ఇబ్బందులు తొలిగాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ 'సాక్షి'కి కృతజ్ఞతలు తెలిపారు.

ఓపెన్ ప్లాట్లకు పొజిషన్


పట్టాలిచ్చె.. పొజిషన్ మరిచె

ముంపు గ్రామాలైన ఏటిగడ్డకిష్టాపూర్, లక్ష్మాపూర్, వేములగాట్, పల్లెపహాడ్, రాంపూర్, బ్రాహ్మణబంజేరుపల్లి, ఎర్రవల్లి, సింగారం గ్రామాలకు చెందిన 5300పైగా కుటుంబాలు గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోకి 2021 మార్చి నెలలో వచ్చారు. పరిహారం, ప్యాకేజీలు, ఇళ్లు, ఓపెన్‌ప్లాట్లు, పాఠశాలల సమస్యలతో ఉక్కిబిక్కిరవుతున్నారు. వీరి సమస్యల పరిష్కారానికి అధికారులు పకడ్బందీ కార్యాచరణ అమలు చేయలేదు. ఈ క్రమంలోనే 'సాక్షి' దినపత్రికలో గతేడాది మే 19 నుంచి 21వరకు అంశాల వారీగా కథనాలు ప్రచురించింది. మంత్రి హరీశ్‌రావు స్పందించి పట్టాలిచ్చి పొజిషన్ ఇవ్వకుండా ఉన్న ఓపెన్ ప్లాట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 2022 మే 20న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు కాలనీని సందర్శించి, కొద్ది రోజుల్లోనే 2800కుపైగా ఓపెన్‌ప్లాట్లకు పొజిషన్ ఇప్పించారు.


ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఓపెన్ ప్లాట్ల కేటాయింపు తర్వాత కొనసాగుతున్న నిర్మాణాలు

గవర్నర్‌తో సెల్ఫీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బొల్లారంలోని రాష్ట్రపతి నిలయాన్ని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలకు చెందిన పదిమంది విద్యార్థులు గురువారం సందర్శించారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసైతో విద్యార్థులు ఒక సెల్ఫీ దిగి సంబరపడ్డారు.


గవర్నర్‌తో విద్యార్థులు

ఆలయాల అభివృద్ధికి కృషి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి


జాతర ఉత్సవాల్లో సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): పురాతన ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం హత్నూర మండలం సికింద్లాపూర్ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని రెండు రోజులపాటు జాతర ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ పండగలను ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు సునీతారెడ్డి, మదన్ రెడ్డిలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, ఎంపీటీసీలు వెంకటయ్య, విఠల్ రెడ్డి, సర్పంచ్‌లు మాణిక్య రెడ్డి, వీరస్వామి గౌడ్, నాయకులు శ్రీకాంత్, యాదగిరి, వీరేందర్, రవి పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం గ్రామంలో మల్లన్న జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లేకపోతె మాధవి రమేశ్ నాయక్, తదితరులు ఉన్నారు.

ప్రతిపక్షాలకు ఓటు అడిగే అర్హత లేదు

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రతిపక్ష పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని, వారు ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో పార్టీ ముఖ్యనాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ఆత్మీయ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మూడోసారి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీకి కార్యకర్తలు పునాదిలాంటి వారని, వారికి అండగా ఉంటామన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఏప్రిల్ 9వ తేదీన ఉదయం 10గంటలకు తెల్లాపూర్ మున్సిపల్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తామని, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, బాలాజీ, నాగరాజు, రవీందర్ రెడ్డి, శ్రీశైలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాల్లారెడ్డి, మల్లేపల్లి సోమిరెడ్డి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే రాములోరి తలంబ్రాలు

సంగారెడ్డి టౌన్: టీఎస్ ఆర్టీసీ ద్వారా బుక్ చేసుకుంటే ఇంటి వద్దనే భద్రాచలం సీతారాముల ముత్యాల తలంబ్రాలను అందిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. గురువారం కలెక్టర్ సీతారాముల కల్యాణ తలంబ్రాల కోసం బుక్ చేసుకున్నారు. తలంబ్రాల కోసం రూ.116తో బుక్ చేసుకుంటే టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ వారు ఇంటి వద్దకే వచ్చి తలంబ్రాలు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బసవరాజ్ పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ పల్లెలు


సర్పంచ్‌లతో ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): బీఆర్‌ఎస్ పాలనలో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెంది దేశానికే ఆదర్శంగా నిలిచాయని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండల కేంద్రమైన వట్‌పల్లి రైతువేదిక భవనంలో గురువారం దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ సత్ వికాస్ పురస్కారాలను సర్పంచ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పల్లెలు అభివృద్ధి చెందాయని, దీనికి ఈ పురస్కారాలే నిదర్శనమన్నారు. మనం కాదు మాట్లాడాల్సింది.. మనం చేసే పని మాట్లాడాలి అంటూ ఈ అవార్డులు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను అభినందించి శాలువాలతో సత్కరించారు. ఎంపీపీ పత్రి కృష్ణవేణి, జెడ్పీటీసీ అపర్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పి.సురేఖ, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు నర్సింలు, వరము చైర్మన్ వీరారెడ్డి తదితరులున్నారు.

31లోగా రుణ లక్ష్యాలను సాధించాలి

కలెక్టర్ డాక్టర్ శరత్



సమావేశంలో కలెక్టర్, ఆయా శాఖల అధికారులు

సంగారెడ్డి టౌన్: బ్యాంకర్లు ఈనెల 31లోగా రుణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని, వివిధ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేయొద్దని కలెక్టర్ డాక్టర్ శరత్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సమన్వయ కమిటీ(స్పెషల్ డీసీసీ) సమావేశం జరిగింది. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల్లో శాఖల వారీగా లక్ష్యాల పురోగతి, పెండింగ్, యూనిట్ల గ్రౌండింగ్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లలో వివిధ పథకాల కింద అందిస్తున్న యూనిట్లకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా వేగవంతంగా గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం పంట రుణాల లక్ష్యం రూ.2,450 కోట్లు కాగా మార్చి 20 నాటికి రూ.2,482.75 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. వానాకాలం లక్ష్యం రూ.1,473 కోట్లు కాగా రూ.1,392.76కోట్లు రుణాలు ఇచ్చామని, యాసంగి రుణ లక్ష్యం రూ.976.99 కోట్లు కాగా రూ.1,089.99 కోట్ల రుణాలు అందించినట్లు బ్యాంకర్లు కలెక్టర్‌కు వివరించారు. డీఆర్డీఏ ద్వారా స్వయం సహాయక సంఘాలకు రూ.840 కోట్ల రుణ లక్ష్యం ఉండగా ఇప్పటివరకు రూ.857 కోట్లను అందించినట్లు తెలిపారు. లక్ష్యాన్ని మించి పంట రుణాలు, స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రుణాలు అందించినందుకు బ్యాంకర్లను, సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ గోపాల్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య కేంద్రాలు

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసిందని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ అధికారులతో కంటి వెలుగు శిబిరాలు, ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా ఎనిమిది విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారన్నారు. బిలాల్‌పూర్, ఝరాసంగం, జిన్నారం, ఆర్‌సీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా ఆరోగ్య కేంద్రం సేవలపై ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు విస్తృత ప్రచారం నిర్వహించి మహిళలందరికీ వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్రనాళ ఇన్‌ఫెక్షన్లు, పీఐడీ, పీసీఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు వంటి సమస్యలతో బాధపడుతున్న మహిళలు ఆరోగ్య కేంద్రాలను వినియోగించుకునేలా చూడాలన్నారు. మహిళా ఆరోగ్య కేంద్రాలకు వచ్చే మహిళల వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 55,466 రీడింగ్ గ్లాసులు, 24 వేల ప్రిస్క్రిప్షన్ గ్లాసులను అందించినట్లు తెలిపారు. 284 పంచాయతీలు, 102 మున్సిపల్ వార్డుల్లో కంటి వెలుగు శిబిరాలు పూర్తయినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, డాక్టర్ శశాంక్, డాక్టర్ రాజేశ్వరి పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలి

అకాల వర్షాలతో జిల్లాలో జరిగిన పంట నష్టం వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యాన, విద్య, గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం, మండలాల వారీగా టీంలను ఏర్పాటు చేసి పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారి రాజేశ్‌కు సూచించారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ మొబిలైజేషన్ 50 శాతం దాటాలన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

రైతు మృతి



కట్ట డెవిడ్ (ఫైల్)

రామాయంపేట(మెదక్): మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రైతు పొలానికి వెళ్లి అకస్మాత్తుగా మృతిచెందాడు. రైతు కట్ట డేవిడ్ (35) గురువారం ఉదయం పొలంలో ఉన్న బోరు వద్దకు వెళ్లి వరిపంటను చూసి అక్కడే చెట్టుకింద కూర్చొని మృతిచెందాడని గ్రామస్తులు తెలిపారు. గుండెపోటుతో మృతి చెంది ఉంటాడని వారు భావిస్తున్నారు. డెవిడ్ మృతికి సర్పంచ్ బొడ్డు శంకర్, ఉప సర్పంచ శైలజ, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు స్రవంతి సంతాపం వ్యక్తంచేశారు.

డాక్టర్ హేమరాజ్‌సింగ్‌కు ఎంపీ పరామర్శ



హేమరాజ్‌సింగ్ ను పరామర్శిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాకటౌన్: అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ హేమరాజ్‌సింగ్‌ను గురువారం మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వ్యక్తి ఆత్మహత్య

చేగుంట(తూప్రాన్): కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన చేగుంట మండల పరిధిలోని చందాయిపేటలో జరిగింది. చేగుంట ఎస్‌ఐ ప్రకాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చందాయిపేట గ్రామానికి చెందిన తలారి నరేందర్ (32) పెద్ద శివునూర్ గ్రామానికి చెందిన నాగలక్ష్మిని తొమ్మిదేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నాడు. వివాహమైన కొన్ని రోజులకే గొడవలు ప్రారంభమైయాయి. వీరికి వర్షిణి కూతురు ఉంది. దీంతో అత్తగారి ఊరిలోనే ఉంటూ నరేందర్ మేస్త్రీ పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. తరచూ భార్యాభర్తలు గొడవపడుతున్నారు. 20 రోజుల క్రితం భార్యను వదిలి స్వగ్రామం వచ్చి తల్లివద్దే ఉంటున్నాడు. బుధవారం ఇంటిలో ఉరివేసుకున్నాడు. మృతుడు తల్లి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మృతుడి వివరాలు లభ్యం

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని మేడికుందా శివారులో బుధవారం చెట్టుకు ఉరేసుకున్న వ్యక్తి వివరాలు గురువారం తెలిశాయి. ఎస్‌ఐ అంబర్యా తెలిపిన వివరాల ప్రకారం రాయికోడ్ మండల కేంద్రానికి చెందిన గొని వీరయ్య(75) కొన్ని రోజులుగా మానసిక స్థితి సరిగాలేదు. ఈనెల 21వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. 22న చెట్టుకు ఉరివేసుకొని కనిపించడంతో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుమారుడు నర్సింహులు ఇచ్చిన వివరాల ఆధారంగా జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లుగా కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇరువర్గాలపై కేసు నమోదు

శివ్వంపేట(నర్సాపూర్): భూ వివాదంలో గొడవపడిన ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవికాంత్‌రావు తెలిపారు. మండల పరిధి సికింద్లాపూర్ గ్రామ పరిధిలో గురువారం జరిగిన భూ వివాదంలో ఇరు వర్గాలు పరస్పరం దూషించుకోవడంతో పాటు దాడులు చేసుకుంటున్నారని సమాచారం రావడంతో శివ్వంపేట, మనోహరాబాదు, తూప్రాన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చెదరగొట్టారు.

నదికి కొత్త నడక నేర్పిన కేసీఆర్

- బ్రహ్మంగారి ఊహకు అందని తీరు
- అవార్డులతో పోటీతత్వం
- పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి టి.హరీశ్‌రావు



మాట్లాడుతున్న మంత్రి హరీశ్ రావు

సిద్దిపేటజోన్: ఒకప్పుడు సహజసిద్ధమైన ప్రవాహాన్ని కల్గి ఉండే నది నడకను కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టు ద్వారా నదికి కొత్త నడక నేర్పిన గొప్ప వ్యక్తి సీఎం కేసీఆర్ అని, ఆయన మదిలో మెదిలిన ఆలోచన వల్ల పరిస్థితులను బట్టి నది దిగువ ప్రాంతం నుంచి ఎగువకు పారేలా డిజైన్ చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు గురించి కాలజ్ఞానం రాసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కూడా ఇది రాయకపోవచ్చు. అలా నదికి కొత్త నడక సీఎం కేసీఆర్ నేర్పిన విషయాన్ని నది రివర్స్ ప్రవాహం తీరును మంత్రి వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అప్పగిస్తే ఇక తెలంగాణ భవిష్యత్ ఉంటుందా అని ప్రశ్నించారు. అవార్డుల గ్రామాల మధ్య పోటీతత్వం నిలుపుతుందని, సిద్దిపేటకు అవార్డులు కొత్త కాదన్నారు. అనంతరం నియోజకవర్గ పరిధిలోని 60 అవార్డులు పొందిన గ్రామాల పాలకవర్గం, అధికారులను సన్మానించారు.

8121 మందికి కిట్స్ పంపిణీ

తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని 8121 మంది బోధకాల వ్యాధి పీడితులకు రూ.40 లక్షలతో మందులు, సబ్బులు సామగ్రి కిట్స్ పంపిణీ చేశారు.

పూర్తి హక్కుదారులు

ప్రభుత్వం జీఓ58.59 ద్వారా పూర్తి హక్కుపత్రాలు ఇస్తుందని ఇక మీరే హక్కుదారులని మంత్రి పేర్కొన్నారు. జీఓ 58, 59 కింద 600మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు.

ఏర్పాట్లు అద్భుతంగా చేయాలి

శ్రీరామనవమి, రంజాన్ పండుగ ఏర్పాట్లు అద్భుతంగా చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. కలెక్టర్ ప్రశాంత్ జె.పాటిల్, పోలీస్ కమిషనర్ శ్వేత, జెడ్పీ చైర్మన్ రోజాశర్మ, ఎమ్మెల్సీ ఫారూఖ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 14న హైదరాబాద్ లో 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్ వద్ద ఆవిష్కరణ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మహనీయుల జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం

సాక్షి, సిద్దిపేట: ఇవాళ తెలంగాణ పల్లెల్లో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కనిపిస్తున్నదని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులలో దేశంలో 10 అవార్డులకు గాను 7 అవార్డులు రాష్ట్రం సాధిస్తున్నదన్నారు. బీజేపీ నాయకులు ఢిల్లీలో అవార్డులను ఇచ్చి.. గల్లీలో విమర్శిస్తున్నారన్నారు. తెలంగాణలో యాసంగి 57 లక్షల ఎకరాల వరిసాగయితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 16లక్షల ఎకరాలలో వరిసాగు అవుతుందన్నారు. గతంలో నీరు, గడ్డి లేక పశువులను కబేళాలకు అమ్ముకునేవారన్నారు. తెలంగాణలో కరువు అనే పదాన్ని డిక్షనరీ నుంచి తొలగించామని స్పష్టం చేశారు. రైతుల నాణ్యమైన కరెంట్ కోసం రోజుకు రూ 70 కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజారాధాక్రిష్ణ శర్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

హాజరైన కలెక్టర్, ఎమ్మెల్యే



ప్రతిష్ఠ పూజలో ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కన్నుల కొనసాగుతోంది. దాత దశరథ్‌రెడ్డి ఆలయ నిర్మాణం చేపట్టారు. శుక్రవారం ధ్వజస్తంభం, సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ఆలయ ఈఓ సార శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ప్రభుశర్మ, రాధకిషాన్‌శర్మ, దేవిశ్రీ, సిబ్బంది శ్రీనివాస్, రామకృష్ణ, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠలో కలెక్టర్, ఎమ్మెల్యే

గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ పూజా మహోత్సవానికి కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరయ్యారు. ఆంజనేయస్వామి సన్నిదానంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని కలెక్టర్ అన్నారు. కామారెడ్డి వాస్తవ్యులు రవీందర్‌రావు దంపతులు సత్యనారాయణస్వామి వెండి మూల విరాట్ విగ్రహం గురువారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. వారిని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ సన్మానించారు. కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, నర్సాపూర్ ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ బాలమణి, ఎంపీటీసీ దశరథ్, బీఆర్‌ఎస్ నాయకులు పైడి శ్రీధర్‌గుప్తా, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, నారాయణరావు, దర్శన్‌రావు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లండి

- రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- సన్నాహక సమావేశంలో నాయకులకు పిలుపు



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

తూప్రాన్: ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ రాష్ట్ర ఫుడ్స్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డితో కలిసి సన్నహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలు, సభ్యత్వం తీసుకున్నవారు, పార్టీ సానుభూతిపరులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సూచనల మేరకు తూప్రాన్ ఉమ్మడి మండలంలోని మనోహరాబాద్‌లో ఏప్రిల్ 1న, తూప్రాన్‌లో ఏప్రిల్ 4న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని సూచించారు. మెదక్ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత శేఖర్‌గౌడ్‌తో నియోజకవర్గ ఇన్‌చార్జిలు హాజరవుతారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు స్పందించి కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తదితర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు భాగనవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సతీశ్‌చారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మండలానికి రూ.78.5 లక్షల సీడీపీ నిధులు

ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి



మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ

పాపన్నపేట(మెదక్): పాపన్నపేట మండలానికి సీడీపీ నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ శేరి సుభాశ్ రెడ్డి తెలిపారు. గురువారం మధ్యాహ్నం హవేలీఘన్‌పూర్ మండలం కూచన్ పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో పాపన్నపేట మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలకు మంజూరు పత్రాలు అందజేశారు. అభివృద్ధి పనులకు సంబంధించి రూ.78.5 లక్షల రూపాయల నిధులను సీడీపీ నుంచి కేటాయించినట్లు ఎమ్మెల్సీ వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, సర్పంచులు శ్రీనాథరావు, లింగారెడ్డి పార్టీ, మండల బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఏడుకొండలు, విఠల్, ఆశయ్య, రామతీర్థం కురుమ సంఘం అధ్యక్షుడు సాయిలు, ఏడుపాయల దేవస్థానం మాజీ డైరెక్టర్ చెన్నగౌడ్ పాల్గొన్నారు.

పేస్కేల్ అమలుపై సెర్ప్ ఉద్యోగుల హర్షం



ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డిని సన్మానిస్తున్న సెర్ప్ ఉద్యోగులు

గజ్వేల్‌రూరల్: గ్రామీణ పేదిరక నిర్మూలన సంస్థ(సెర్ప్)లో విధులు నిర్వహిస్తున్న తమకు పేస్కేల్ అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగులు మాట్లాడుతూ గత 23 ఏళ్లుగా గ్రామీణ ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుభాశ్, ఏపీఎంలు ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, ఎస్. యాదగిరి, యాదగిరి, శైలజ, నియోజకవర్గ పరిధిలోని సీసీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిర్వాకం

విద్యార్థులతో బెంచీలు మోయించిన వైనం



బెంచీలను మోసుకువెళ్తున్న విద్యార్థులు

వట్‌పల్లి(అందోల్): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే విద్యార్థులతో బెంచీలు మోయించిన తీరు విమర్శలకు దారితీసింది. గురువారం వట్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రధాన రహదారిలో గల ఫర్నిచర్ షాపు నుంచి పాఠశాల వరకు దాదాపు అర కిలోమీటర్ మేర బెంచీలను మోసుకుంటూ తీసుకువెళ్లారు. విద్యార్థులను చూసిన పలువురు తీసిన ఫొటో వాట్సాప్ గ్రూపుల్లో వైరల్ అయ్యింది. ఈ విషయంపై హెచ్‌ఎం బాలయ్యను వివరణ కోరగా విద్యార్థులతో బెంచీలు మోయించలేదని, విద్యార్థులే అత్యుత్సాహంతో కొద్ది దూరం మోసుకొచ్చి మళ్లీ ఫర్నిచర్ షాపు వద్దే ఉంచారని తెలిపారు. ఎంఈఓ బి.కృష్ణను వివరణ కోరగా వాట్సాప్‌లో వచ్చిన ఫొటోలను చూసి హెచ్‌ఎంను ప్రశ్నించగా రెండు బెంచీలను మాత్రమే తెచ్చారని తెలిపాడని, విద్యార్థులతో ఎటువంటి పనులు చేయించరాదని సూచించినట్లు తెలిపారు.

వడగళ్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి



అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సిద్దిపేటరూరల్: అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేలు ఇచ్చి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ గురువారం కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలో అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి విపత్కర పరిస్థితుల నుంచి రైతాంగాన్ని ఆదుకునే అవకాశాన్ని చేజేతుల కోల్పోతున్నామన్నారు. అకాల వర్షాలు, వడగళ్ల వానతో జిల్లాలోని రైతాంగం పంట నష్టపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి సమగ్ర నివేదిక తయారు చేయాలని, జిల్లాలోని రైతు సంఘాలతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పంట తీవ్రతను అంచనా వేయాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం అందించడంలో ప్రభుత్వం ఉదాసీనత ప్రదర్శిస్తే బీజేపీ పక్షాన రైతుల కోసం పోరాడతామని హెచ్చరించారు. ఇకనైనా తెలంగాణలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలుపరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కురిక్యాల రాములు, గుండ్ల జనార్దన్, మెరుగు భూమేశ్ గౌడ్, కిసాన్ మోర్చా నాయకులు గడ్డమీది రామస్వామి, పరకాల తిరుపతిరెడ్డి, మన్నే శీను, పాలకొల్లు వెంకటరెడ్డి, చల్లారం రమేశ్ రెడ్డి, మార్కండి ఎగొండ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అపశ్రుతి

- ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి
- పరామర్శించిన డీఆర్‌డీవో గోపాల్‌రావు



ప్రభుత్వ ఆస్పత్రిలో రాజు మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ గోపాల్‌రావు

తొగుట(దుబ్బాక): ఉపాధి పనుల్లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి యువకుడు మృతిచెందాడు. ఈ సంఘటన మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లిలో గురువారం జరిగింది. గ్రామస్తులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బ్యాగరి ఉమ్మరాజు (31) ఉపాధి పనికి వెళ్లాడు. పొలాల్లో చల్లేందుకు చెరువు మట్టిని ట్రాక్టర్‌లో తరలిసున్నారు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీకొట్టింది. దీంతో రాజు ట్రాక్టర్ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన తోటి కూలీలు గ్రామస్తుల సహాయంతో చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో కన్నుమూశాడు. మృతుడికి భార్య సుజాత, పిల్లలు చందనశ్రీ (5), శివ మహేష్ (3), తల్లిదండ్రులున్నారు. విషయం తెలుసుకున్న డీఆర్‌డీవో గోపాల్‌రావు ప్రభుత్వ ఆస్పత్రి మార్చరీలో ఉమ్మరాజు మృతదేహన్ని పరిశీలించారు. అనంతరం అతడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఎంపీడీవో శ్రీధర్, సర్పంచ్ జ్యోతి మల్లారెడ్డి, ఏపీఓ కిషన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ రాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కనకయ్య, సీనియర్ నాయకుడు గాందారి నరేందర్‌రెడ్డి ఉన్నారు.

దొంగ అరెస్ట్

వారం క్రితం జైలు నుంచి విడుదల

పటాన్‌చెరు టౌన్: 27 దొంగతనాలకు పాల్పడిన దొంగ వారం క్రితం జైలు నుంచి విడుదలయ్యాడు. పటాన్‌చెరు పరిధిలోని పాన్ డబ్బాలో చోరీకి పాల్పడి తిరుగుతున్న దొంగను పోలీసులు పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. క్రైం ఎస్‌ఐ పవన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్‌కు చెందిన వడ్డే కుమార్ అలియాస్ సంపంగి శివకుమార్ ఈనెల 21వ తేదీన పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లో పాన్‌షాపులో చోరీకి పాల్పడ్డాడు. దాదాపు రూ.10 వేలపైగా విలువైన సామగ్రిని ఎత్తుకెళ్లాడు. దీంతో పాన్‌షాపు నిర్వాహకుడు పోలీసులను ఆశ్రయించాడు. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. గురువారం పటాన్‌చెరు మండలం ముత్తంగి సమీప హోటల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వడ్డే కుమార్ అలియాస్ శివకుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా ఇస్నాపూర్ పాన్‌షాపులో చోరీ చేసినట్లు అంగీకరించాడు. అంతేకాక గతంలో మెదక్, జోగిపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, చందానగర్ ప్రాంతాల్లో 27 దొంగతనాలను చేసి ఆరుసార్లు జైలుకు వెళ్లివచ్చినట్లు చెప్పాడు. పాన్‌షాపులో ఎత్తుకెళ్లిన సామగ్రిని స్వాధీనంచేసుకుని రిమాండ్‌కు తరలించారు.

తేనెటీగల పెంపకంతో స్వయం ఉపాధి

- కేవీకే శాస్త్రవేత్త రవికుమార్
- తునికి కేవీకేలో రైతులకు శిక్షణ



తునికి కేవీకేలో తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త రవికుమార్

కౌడిపల్లి(నర్సాపూర్): ఆధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా తేనెటీగల పెంపకంతో రైతులు, యువతకు స్వయం ఉపాధి లభిస్తుందని కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ తెలిపారు. గురువారం కౌడిపల్లి మండలం తునికి వద్ద గల (కృషి విజ్ఞాన కేంద్రం) కేవీకేలో రైతులు, యువకులకు అగ్రికల్చర్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, యువత వ్యవసాయంతో పాటు అనుబంధంగా తేనెటీగల పెంపక చేపట్టవచ్చన్నారు. తక్కువ ఖర్చుతో మంచి లాభాలు వస్తాయని, ప్రభుత్వం సైతం సహకరిస్తుందని తెలిపారు. స్వచ్ఛమైన తేనెకు మంచి గిరాకి ఉందని, వినియోగం అధికంగా ఉన్నప్పటికీ ఉత్పత్తి తక్కువగా ఉందన్నారు. ఉత్సాహవంతులు తేనెటీగల పెంపకం చేపట్టడం ద్వారా మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆధునిక, శాస్త్రీయ పద్ధతుల ద్వారా తేనెటీగలను పెంచవచ్చన్నారు. పొలాల్లో వ్యవసాయానికి అనుబంధంగా తేనెటీగలను పెంచితే పరపరాగ సంసర్కం జరిగి అధిక దిగుబడి లభిస్తుందన్నారు. ఎంపిక చేసిన రైతులకు 25 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఉదయ్, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, అనూష రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థికసాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే, పక్కన కలెక్టర్

మెదక్ కలెక్టరేట్: కొల్చారం మండలం రంగంపేటలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన విద్యార్థులతోపాటు తీవ్రంగా గాయపడిన విద్యార్థి కుటుంబాలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేశ్‌తో కలిసి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. 2022 జూన్ 28వ తేదీన కొల్చారం మండలం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శివాయిపల్లి జశ్వంత్, తూర్పాటి రజినీకాంత్‌లో ప్రమాదంలో మరణించగా, విద్యార్థి రాంచరణ్ తీవ్రంగా గాయపడి పూర్తి అంగవైకల్యానికి గురయ్యాడు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జరిగిన సమావేశంలో మృతి చెందిన ఇద్దరు విద్యార్థులు, అంగవైకల్యం చెందిన విద్యార్థి కుటుంబానికి ఎమ్మెల్యే రూ.2 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భెల్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడి మృతి



ఆందోళన చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భెల్ పరిశ్రమలో క్రేన్ హుకు తలపై పడి ఓ కాంట్రాక్ట్ కార్మికుడు మృతి చెందాడు. ఈ సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం హైదరాబాద్ నగరంలోని ధూల్‌పేటకు చెందిన ముత్యాల మధు(35) ఓ కాంట్రాక్టర్ వద్ద పెయింటింగ్ కార్మికుడిగా పనిచేసున్నాడు. 20 రోజులుగా భెల్ పరిశ్రమలో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. గురువారం సాయంత్రం 3.30 గంటల సమయంలో పరిశ్రమలోని 8 బ్లాక్‌లో బాత్రూంకు వెళ్తున్నాడు. ఆసమయంలో సుమార్ 30 అడుగుల పైనుంచి క్రేన్ హుక్ జారీ మధు తలపై పడింది. దాంతో మధు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కార్మిక సంఘాల నాయకులు మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనకు దిగారు. దాంతో యాజమాన్యం సానుకూలంగా స్పందించింది. మృతుడికి ఇంటర్మీడియట్ చదువుతున్న కుమార్తె ఉంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోధు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాన్స్‌కో విజిలెన్స్ దాడులు

నర్సాపూర్ రూరల్: నర్సాపూర్ మండలం నారాయణపూర్ గ్రామంలో ట్రాన్స్‌కో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. కరెంటు మీటర్ లేకుండా విద్యుత్ స్తంభాలపై నుంచి నేరుగా విద్యుత్ వినియోగిస్తున్న నక్క రవి, నక్క శివరాములు పై కేసు నమోదు చేసినట్లు ట్రాన్స్‌కో విజిలెన్స్ సీఐ రామచంద్రరావు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు పోరాడాలి

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్



సంగారెడ్డిలో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): హిందూత్వ మతోన్మాద విధానాలను వ్యతిరేకించడంతో పాటు ప్రజాస్వామ్య లౌకిక విలువల పరిరక్షణకు పోరాడాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్ పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సంగారెడ్డిలోని జాతీయ రహదారిపై ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ ఏనిమిదేళ్ల మోదీ ప్రభుత్వ హయాంలో దళితులు, బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసుల పక్షాన మాట్లాడే వారిని అక్రమంగా జైలులో నిర్బంధిస్తూ మతం పేరుతో, కులం పేరుతో ప్రజాస్వామ్య విధ్వంసకర పాలన చేస్తున్నారని విమర్శించారు. సమసమాజ స్థాపనే లక్ష్యంగా ఒక కులం, మరొక కులాన్ని ఒక మతం, మరొక మతాన్ని దోపిడీ, పీడనలేని సమాజ స్థాపనకు తన ప్రాణాన్ని భగత్ సింగ్ త్యాగం చేశాడని గుర్తు చేశారు. అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తే వారిని దేశ ద్రోహులుగా ముద్ర వేస్తూ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. భగత్ సింగ్ కలలు కన్నా తమ సమాజ స్థాపన కోసం విద్యార్థి యువత నడుంబిగించి పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఓ వైపు పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేయాలని చూస్తున్నారన్నారు. మరో వైపు ఎంతో కష్టపడి చదివిన వారిని టీఎస్‌పీఎస్సీ నిర్లక్ష్యం వల్ల పేపర్ లీక్ చేసి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడాలని చూస్తున్నారని, తక్షణమే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోకపోతే రాబోవు రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధార్థ, జిల్లా సహాయ కార్యదర్శి గంజి హర్షిత్, జిల్లా కోశాధికారి ఆర్ శ్రీకాంత్, డివిజన్ నాయకులు పవన్ కల్యాణ్, శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.